క్లుప్తంగా

జయప్రదం చేయండి

నెహ్రూసెంటర్: ఈనెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం వరిపెల్లి వెంకన్న అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో బి.అజయ్‌సారథిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కురవి: పత్తి దిగుమతులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 11శాతం సుంకాలు తగ్గించడం విరమించుకోవాలని డిమాండ్ చేస్తు సంయుక్త కిసాన్ మోర్చా, ఎస్‌కేఎం సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సుధాకర్, సామ పాపయ్య, వెంకన్న, వీరభద్రం పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ సంబంధించిన నిక్షయ మిత్ర కరపత్రాలను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, కాళోజీ వాకార్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంబాల విజయ్‌కుమార్, మార్నేని వెంకన్న, ఎడ్ల వేణు, వెంకన్న, డోలి సత్యనారాయణ పాల్గొన్నారు.

సత్కారం

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షతో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీని స్థాపించిన స్ఫూర్తి ప్రదాత రామసహాయం శ్రీధర్‌రెడ్డికి మంగళవారం మండలంలోని కంబాలపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం గిరిజ, హెచ్‌ఎం లక్ష్మి పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆవునూరి రవి, రాధిక, సువర్ణ, శ్రీజ, కవిత తదితరులు పాల్గొన్నారు.

మావో స్ఫూర్తితో ఉద్యమిద్దాం

నెహ్రూసెంటర్/నెల్లికుదురు/బయ్యారం: కమ్యూనిస్టు యోధుడు చైనా విప్లవోద్యమ నాయకుడు మావో స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు హలావత్ లింగన్న, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ అన్నారు. మావో జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మంగళవారం నివాళులర్పించారు.

ఆర్థికసాయం

కురవి: తన తండ్రితో చేసిన స్నేహాన్ని దృష్టిలో పెట్టుకుని తండ్రి స్నేహితుడు కొత్త రాములు ఇటీవల జారీ పడడంతో కాలు విరిగిపోవడాన్ని తెలుసుకున్న గజ్జి లింగన్న కొడుకు గజ్జి శ్రీనివాస్ మంగళవారం కొత్త రాములుకు రూ.25వేల ఆర్థికసాయం అందజేశాడు. కార్యక్రమంలో కొత్త నరేష్, శ్రీలమంతుల సోమప్ప, బొల్లు సాయి, రాంరెడ్డి, అనిల్‌కుమార్ దేశ్‌ముఖ్ పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

తొర్రూరు: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని సంఘ తొర్రూరు డిపో కార్యదర్శి పంజాల వెంకన్న కోరారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మంగళవారం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. సంఘ నాయకులు గూడెల్లి రామచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వెంకన్న మాట్లాడారు. 2017 నుంచి రావాల్సిన ఏరియర్స్ వెంటనే మంజూరు చేయాలన్నారు.

మృతదేహం లభ్యం

కురవి: మండలంలోని తిర్మలాపురం-నల్లెల్ల శివారులోని గణేష్ కుంటలో భూతం వెంకన్న మృతదేహం మంగళవారం లభ్యమైనట్లు కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. ఈనెల 7న ఆదివారం కురవికి చెందిన భూతం వెంకన్న, బాజ వెంకన్న గణేష్ కుంట వద్దకు తాబేళ్ల వేట కోసం వెళ్లారు. కుంటలోకి దిగి గల్లంతైన భూతం వెంకన్న మృతదేహం కోసం సోమవారం అగ్నిమాపక శాఖ అధికారులు వెతికిన దొరకలేదు. మంగళవారం ఉదయం కుంటలో వెంకన్న మృతదేహం తేలికనిపించడంతో కురవి పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మానుకోట జనరల్ ఆసుపత్రికి తరలించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించినట్లు ఎస్సై తెలిపారు. భూతం వెంకన్న కుమారుడు సాయి బాలనేరస్తుడిగా మానుకోట బాలనేరస్తుల జైలులో ఉన్నాడు. అంత్యక్రియలకు రాలేకపోవడంతో కుమార్తె తలకొరివి పెట్టింది.

రిజర్వేషన్లపై రాజకీయాలు తగవు

తొర్రూరు: లంబాడీలను ఎస్టీ రిజర్వేషన్ తొలగించాలనే రాజకీయ కుట్రలు మానుకోవాలని ఎల్‌జేఏసీ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ ధరావత్ కిషన్‌నాయక్ అన్నారు. లంబాడ జేఏసీ ఆధ్వర్యంలో హన్మకొండలో జరిగిన శాంతి ర్యాలీకి మంగళవారం తొర్రూరు మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ధరావత్ జైసింగ్, నాయకులు కాలునాయక్, జాటోతు స్వామి నాయక్, టీకు నాయక్, బాలు పాల్గొన్నారు.

కవిత్వమే ఆయుధంగా పోరాటం

తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కాళోజీ తెలంగాణ భాషా అభివృద్ధికి కృషి చేశారన్నారు. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని పోరాటం చేశారన్నారు. రజాకార్లపై తన కలంతో ధ్వజమెత్తి తెలంగాణ ప్రజలను మేల్కొల్పడంలో ప్రముఖ పాత్ర వహించిన మహానుభావుడు కాళోజీ అని కొనియాడారు.

\- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: కాళోజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు



మహబూబాబాద్: మున్సిపల్ కార్యాలయంలో..



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో..



గార్ల: జూనియర్ కళాశాలలో..



డోర్నకల్ తహసీల్దార్ కార్యాలయంలో..



పెద్దవంగరలో ..



మహబూబాబాద్ అర్బన్: జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో..



తొర్రూరు: తహసీల్దార్ కార్యాలయంలో..



మరిపెడలో..



దంతాలపల్లి: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కేసముద్రం: శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో..



కురవి: సూదనపల్లిలో..



బయ్యారంలో..



నెల్లికుదురు: నరసింహులగూడెం పాఠశాలలో..



గూడూరు హైస్కూల్‌లో..



కురవి: సీరోలు మండలం కాంపల్లిలో..

గిరిజనుల వ్యతిరేకి సీఎం రేవంత్‌రెడ్డి

● మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



మాట్లాడుతున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్: గిరిజనులకు లంబాడీలను ఎస్టీ జాబితానుంచి తొలగించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాబురావు సుప్రీం కోర్టులో కేసు వేశారని వారిపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గిరిజనుల వ్యతిరేకి సీఎం రేవంత్‌రెడ్డి అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేసు వేసిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు కేసు విషయంలో సీఎం నివేదిక ఇవ్వాలని దానిని బహిరంగ పర్చాలన్నారు. ఎంపీ బలరాంనాయక్ ఇంట్లోనే పార్టీలకతీతంగా గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు ఈవిషయంపై సమావేశం అయ్యారన్నారు. నాలుగున్నర శాతం ఉన్న రిజర్వేషన్‌ను మాజీ సీఎం కేసీఆర్ పది శాతం చేశారన్నారు. తెల్లం వెంకట్రాం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అయితే పార్టీ కండువా కప్పుకుని పార్టీ కార్యాలయానికి రావాలన్నారు. మండలంలోని రెడ్యాల ఆశ్రమ పాఠశాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తే రద్దు అయ్యిందని, స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్ ప్రత్యేక దృష్టి పెట్టి తిరిగి కళాశాల నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు, బి.శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవం



జెండాను ఆవిష్కరిస్తున్న వెంకన్ననాయక్

నెహ్రూసెంటర్: సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ వెంకన్ననాయక్ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తండాలను జీపీలుగా ఏర్పాటు చేయడం, సేవాలాల్ జయంతికి నిధుల మంజూరులో, పోడు రైతులకు పట్టాలు ఇప్పించడంతో సంఘం కీలక పాత్ర పోషించిందన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని చూస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ, రాష్ట్ర నాయకులు ధరావత్ మోతీలాల్‌నాయక్, కిషన్ నాయక్, జర్పుల బాలునాయక్, భూక్య స్రవంతినాయక్, బానోత్ నరేందర్ పాల్గొన్నారు.

రైతులందరికీ యూరియా అందించాలి



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

గార్ల: మండలంలో రైతులందరికీ యూరియా సరిపడా అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో వరినాట్లు పూర్తయ్యాయని, రైతులు పత్తి, వరి, మొక్కజొన్న పంటలకు యూరియా చల్లుకోవాలంటే, గార్ల పీఏసీఎస్ కార్యాలయంలో తప్ప, ఎరువుల దుకాణాల్లో ఎక్కడ యూరియా దొరకడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మాగం లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పహారా మధ్య యూరియా పంపిణీ



బయ్యారం: ఉప్పలపాడులో యూరియా కోసం క్యూలో రైతులు



నెల్లికుదురు శ్రీరామగిరి సొసైటీ పరిధిలో పోలీసుల పహారా..



మానుకోట పీఏసీఎస్ వద్ద పరిస్థితిని తెలుసుకుంటున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. మంగళవారం యూరియా లోడు రావటంతో రైతులు క్యూలో నిలబడ్డారు. ఉదయం నుంచి వరుస క్రమంలో నిలబడిన రైతులకు కూపన్ అందించారు. పోలీసుల పహార మధ్య యూరియా పంపిణీ చేశారు. - సాక్షి నెట్‌వర్క్

ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

గార్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై న్యూడెమొక్రసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని బలోపేతం చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపునిచ్చారు. మంగళవారం గార్లలోని అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత గార్ల పుర వీధుల్లో పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. మోదీ ప్రభుత్వం అన్నదాతల పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ సదస్సులో పార్టీ డివిజన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జడ సత్యనారాయణ, జి.సత్రు, వీరభద్రం, గౌని భద్రయ్య, గణేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత విధానం అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

కురవి: ఉద్యోగుల నగదు రహిత వైద్యవిధానంతోపాటు వాటికి సంబంధించిన మార్గదర్శకాలు అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాస్టి రమేశ్ అన్నారు. మంగళవారం మోద్గులగూడెం జెడ్పీహైస్కూల్‌లో భోజన విరామ సమయంలో సమస్యల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీతో ప్రభుత్వం జరిపిన చర్చల్లో తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను, బిల్లులను చెల్లించాలని, పీఆర్‌సీ కమిటీ నివేదికను తెప్పించుకుని అమలు చేయాలని తెలిపారు. ఏకీకృత సర్వీస్ రూల్‌ను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండ్ల విజయ్‌కుమార్, బుక్క వీరేందర్, జంగిలి మహిపాల్, చెన్నూరు శ్రీనివాస్, గోపి, జ్యోతి, తిరుపతి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రోబోటిక్స్‌పై శిక్షణ

డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం విద్యార్థులకు రోబోటిక్స్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సోహం అకాడమి ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ 2025-26 కార్యక్రమంలో భాగంగా 7, 8, 9వ తరగతి విద్యార్థులకు శిక్షణనందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బండి నర్సింహరావు, ఉపాధ్యాయులు కూరపాటి శంకర్, మంజులత, రమేష్, వసంతరాణి, సాహెబ్‌అలీ, వరలక్ష్మి, అప్పిరెడ్డి, అమీనాబీ, జె.కమల పాల్గొన్నారు.

సస్పెన్షన్ ఎత్తివేత

మహబూబాబాద్ రూరల్: జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్‌పై సస్పెన్షన్ ఎత్తివేశామని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జ్ ఖాలీద్ అహమ్మద్ మంగళవారం తెలిపారు.

అంగన్‌వాడీ ప్రహరీ కూల్చివేత

పెద్దవంగర: అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ నిర్మించిన ప్రహరీని ఓ వ్యక్తి కూల్చిన సంఘటన మండల పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జయరాం తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం చుట్టు ఉన్న ప్రహరీని బానోతు సోమన్న కూల్చి వేశాడు. అంగన్‌వాడీ టీచర్ సాంబలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పాఠశాలకు స్పీకర్ బాక్స్ అందజేత

కేసముద్రం: కేసముద్రం స్టేషన్ జెడ్పీహైస్కూల్‌కు స్పీకర్ బాక్స్‌ను బొట్టు రమేష్ అనే వ్యక్తి మంగళవారం అందజేశాడు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల ఆక్రమణకు యత్నం

మహబూబాబాద్ రూరల్: పల్లె ప్రకృతివనం, హరితవనాల స్థలాన్ని అక్రమంగా ట్రాక్టరుతో దున్ని ఆక్రమించుకునేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని లక్ష్మీపురం (బి) పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి మంగళవారం రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కూలీల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: వ్యవసాయ, ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. శ్రీనివాస్, లక్ష్మణ్, వెంకన్న, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆక్రమణల నుంచి భూమిని కాపాడాలి

పెద్దవంగర: నిరుపేదలకు ప్రభుత్వం కేటాయించిన భూమి ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాల కోసం గత ప్రభుత్వం భూమి కేటాయించిందన్నారు. డబుల్ బెడ్రూం నిర్మాణానికి మిగిలిన ఇదే భూమిలో పల్లెప్రకృతి వనం, క్రీడా మైదానం ఏర్పాటు చేసిందన్నారు. ఈ భూమిలో కొంత భాగాన్ని ఓ వ్యక్తి ఆక్రమించి ప్రహరీ నిర్మించ తలపెట్టి సాగు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డబుల్‌బెడ్‌రూ కాలనీ వాసులు కోరుతున్నారు.

అంకితభావంతో పని చేయాలి

డోర్నకల్: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల నుంచి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈఓ ఆంగోత్ లక్ష్మానాయక్ కోరారు. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు బండి నర్సింహరావు, వారభద్రరావు, సంఘాల నాయకులు సీహెచ్ శ్రీధర్, వై.సాయిబాబు పాల్గొన్నారు.

ఎరువుల లైసెన్స్ సస్పెన్షన్

బయ్యారం: మండలంలోని రామచంద్రాపురంలోని సన ట్రేడర్స్‌లో అధిక ధరకు యూరియాను విక్రయించారనే ఆరోపణలు రావటంతో విచారణ నిర్వహించిన ఏఓ రాంజీ ఫెర్టిలైజర్‌కు సంబంధించిన లైసెన్స్‌ను సస్పెండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు.

దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

మరిపెడ రూరల్: గిరిజన కౌలు రైతును కులం పేరుతో దూషించడంతోపాటు దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎల్‌హెచ్‌పీఎస్ నంగారబేరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రాంమూర్తి నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు బాధిత యువకుడి బానోతు మనోజ్‌తో కలిసి రాంమూర్తినాయక్ మాట్లాడారు.

ట్రాక్టర్ బోల్తా.. యువకుడి మృతి



మృతదేహాన్ని బయటకు తీసుకువస్తున్న యువకులు



వేణు (ఫైల్)

మహబూబాబాద్ రూరల్: ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ పట్టణ శివారు జమాండ్లపల్లి రోడ్డులో మంగళవారం జరిగింది. మృతుడి తల్లి మాదాసు జయమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని గుమ్ముదూరు ప్రాంతానికి మాదాసు చంద్రయ్య కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమి పట్టణ శివారులోని శివారులోని జమాండ్లపల్లి గ్రామానికి వెళ్లే దారిలో జానాల చెరువు (మేకన్ చెరువు కట్ట సమీపంలో) కాలువ పక్కన ఉంది. చంద్రయ్యకు చెందిన భూమిలో ట్రాక్టర్‌తో దున్నడానికి చింటూ అలియాస్ వేణు (28) వెంటనే అక్కడకు వెళ్లాడు. దున్నుతుండగా అంతలోనే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీకొట్టి దానికింద చింటూ పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు జేసీబీతో చింటూ మృతదేహాన్ని బయటకు తీశారు. మృత దేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పోస్టుమార్టం గదికి తరలించారు. కాగా మాదాసు చింటూ మృతిపై టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తల్లి జయమ్మ తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

కాల్వలో ట్రాక్టర్ పడి ఒకరు..

డోర్నకల్: సీతారామ ప్రాజెక్ట్ కాల్వలో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. డోర్నకల్ మండలంలోని తొడేళ్లగూడెం గ్రామానికి చెందిన చింతకాయల వెంకటేశ్వర్లు (42), ఉప్పరి వినయ్‌తో కలిసి కన్నెగుండ్ల సమీపంలో పొలం దున్నేందుకు వెళ్లారు. అనంతరం సీతారామ ప్రాజెక్ట్ కాల్వ పక్కన దారి వెంట ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కాలవ్లో బోల్తా పడింది. దీంతో వెంకటేశ్వర్లు, వినయ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను ఖమ్మంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ వెంకటేశ్వర్లు మృతి చెందగా వినయ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

లారీలపై యువకుల రాళ్ల దాడి

తొర్రూరు: మద్యం మత్తులో యువకులు లారీలపై రాళ్లతో దాడి చేసి డ్రైవర్లను గాయపర్చిన ఘటన మంగళవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్ నుంచి మిషన్ బేరింగుల లోడును జార్ఖండ్‌కు తరలిస్తున్న ఓ లారీ, మహారాష్ట్ర నుంచి ఏపీలోని ఏలూరు జిల్లా నూజివీడుకు కోళ్ల దాణాతో మరో లారీ తొర్రూరు మీదుగా వెళ్తున్నాయి. మండలానికి ముగ్గురు యువకులు మద్యం మత్తులో దుబ్బతండా సమీపంలో లారీలను అడ్డగించి కాగితాలు చూపాలని డ్రైవర్లను బెదిరించారు. వార నిరాకరించడంతో రాళ్లతో లారీ అద్దాలను పగలగొట్టారు. రాళ్లు విసిరే క్రమంలో హైదరాబాద్‌కు చెందిన డ్రైవర్ తోళ్ల అభిలాష్, క్లీనర్ చిన్నాలకు, రాజమండ్రికి చెందిన డ్రైవర్ పెద్దపాటి రాంబాబులకు గాయాలయ్యాయి. దీంతో బాధితులు 100కు ఫోన్ చేసి సమాచారం అందించగా మండలంలోని వెలికట్టకు చెందిన బందు సాయికిరణ్, మడిపల్లికి చెందిన వేల్పుల లోకేష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో యువకుడు పరారయ్యాడు. లారీ డ్రైవర్ రాంబాబు ఫిర్యాదు మేరకు యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ ఎన్నిక



మురళీ, అధ్యక్షుడు



శ్రీనివాస్, కార్యదర్శి

కేసముద్రం: కేసముద్రం మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా ముల్క మురళీ ఎన్నికయ్యారు. మంగళవారం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం కార్యదర్శిగా గుంజపొడుగు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా తాడబోయిన శ్రీశైలం, ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య, మేకల వెంకన్న, ముల్క వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు రామ్మూర్తి, దాసరి ఎల్లయ్య, కంచ అనిల్, కోశాధికారి చెక్కల కట్టయ్య, కార్యవర్గ సభ్యులు వీరోజి, ఉపేందర్, మహేష్, అశోక్, పందిరి రాజు, పాషా, రవి, గుగులోతు రవి, ఉపేందర్, సేవ్య ఎన్నికయ్యారు.